# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పెద్ద శంకరం పేట, ఏప్రిల్ 22 (సిరి న్యూస్):** భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ – 2025, చట్టం అని జిల్లా కలెక్టర్, రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి – చట్టం 25 అవగాహన సదస్సు మంగళవారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో రైతు వేదిక లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఆర్డీఓ రమాదేవి, మండల ప్రత్యేక అధికారి ఆర్ అండ్ బి ఇ ఈ సర్దార్ సింగ్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విఠల్ రెడ్డి, సంబంధిత రైతులతో కలిసి కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలనతో, ఈ కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సందేశం రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు, అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తుకు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుం దని అన్నారు.పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూ భారతినూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో ఇప్పుడు వర్తిస్తుందని చెప్పారు. సమావేశానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి మాట్లాడుతూ... రైతులు ఎలాంటి భూ సమస్యల కైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు, ఉంటుందని అన్నారు. గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని విమర్శించారు. కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేక పోయే సరికి భూ సమస్యలను అలానే వదిలి వేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టమన్నారు.కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**మెదక్ టౌన్ ఏప్రిల్ 22 (సిరి న్యూస్)** మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకోవాలని మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ ఖలేద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు పై జీర్ణించుకోలేక పద్మాదేవేందర్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసినందున బిఆర్ఎస్ పార్టీ నాయకులపైకేసు పెడితే పద్మా దేవేందర్ రెడ్డికి ఇంత బాధ కలుగు తుందన్నారు. పద్మా దేవేందర్ రెడ్డిమెదక్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్రస్థాయిలో డిప్యూటీ స్పీకర్ పదవి వరించిన మెదక్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని కేవలం మీ పలుకుబడితో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి కోట్లలో కమిషన్ లు సంపాదించుకున్నారే తప్ప ఒక్క పని చేసింది లేదన్నారు. కేవలం అధికారులకు భయభ్రాంతులకు గురిచేసి కమిషన్ల పేరుతో బిల్లులు పెట్టకొని కోట్లాది రూపాయలు తమ బినామీల పేర్ల మీద భూములను రిజిస్ట్రేషన్ లు చేసుకొని అక్రమ సంపాదన పై దృష్టి పెట్టారె తప్ప మెదక్ నియోజకవర్గ ప్రజలకు మీ వల్ల చేసిందేం లేదన్నారు.పద్మా దేవేందర్ రెడ్డి భర్త దేవేందర్ రెడ్డి కోనాపూర్ సొసైటీలో అక్రమాలకు పాల్పడిన విషయం మొత్తం ప్రజానీకానికి తెలుసని తిరిగి కోనాపూర్సొసైటీ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం పునపరిశీలించి ఆ యొక్క కేసులో ఉన్నటువంటి దేవేందర్ రెడ్డినివెంటనేఅరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.పదిసంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలు ఎన్నికల రూపంలో ఇంటికి పంపించిన,బుద్ధి రావడం లేదని మేము అధికారంలోనే ఉన్నామన్న అహంకారం వారి మాటలలో కనిపిస్తుందని, ప్రతిపక్షంలో ఉన్నామనే భావన వారికి కలగడం లేదని అధికార దాహంతో పది సంవత్సరాలు మొత్తం రాష్ట్రాన్ని దోచుకొని ఆర్థిక రాష్ట్రంగా ఉన్నటువంటి తెలంగాణను దివాలా రాష్ట్రం గా చేసిన ఘనత కేవలం కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావుల కే దక్కిందని ఆయన మండిపడ్డారు. మైనంపల్లి హనుమంతరావు, మైనంపల్లి రోహిత్ రావులపై తిరిగి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పుట్టగతులు లేకుండా చేస్తానని ఆయన హెచ్చరించారు.



# నిన్న బిఆర్ఎస్ పార్టీ..నేడు కాంగ్రెస్ పార్టీ

## రోజుకో కండువా మారుస్తున్న కార్యకర్తలు

**చేగుంట, ఏప్రిల్ 22 సిరి న్యూస్:**





మెదక్ జిల్లా నార్సింగి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండకొయ్య శ్రీకాంత్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అనంతరం జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీలోకి నర్సింగ్ కోఆర్డినేటర్ జుకంటి రాజా గౌడ్ ఆధ్వర్యంలో సొంతగూటికి చేరుకున్న కండ్లకోయ శ్రీకాంత్, రాజగౌడ్ మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తకు ఇష్టంలేకుండా పార్టీకండువా కప్పిబిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు అని ఆరోపించారు.ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నాకు ఇష్టం లేకుండా బలవంతంగా బిఆర్ఎస్ పార్టీ వారు పని ఉందని పిలిచి బిఆర్ఎస్, కండువా కప్పేరని,అందుకే నేను తిరిగి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చానని, రాష్ట్రంలో, నియోజకవర్గంలో చెరుకు శ్రీను చేసే అభివృద్ధిని, మంచి పనులకు,ఆకర్షితులై తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, నార్సింగి పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాచి, ఫిషర్ మాన్ మండలాధ్యక్షుడు సుధాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాం మెంబెర్ రాజేష్, జహీర్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ వయసుకే కానీ మనసుకు కాదు : మండల విద్యాధికారి నీరజ

**చేగుంట ఏప్రిల్ 22 సిరి న్యూస్**



చేగుంట మండలంలోని కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గంగా రావు పదవి విరమణ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు పదవి విరమణ అనేది వయస్సు కే కానీ మనస్సుకు కాదన్నారు. గంగారావు మాట్లాడుతూ తన ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన సంతృప్తితో ఉద్యోగ విరమణ చేయడం ఎంతో అదృష్టమని"అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులుఅమరశేఖర్ రెడ్డి,శ్రీనివాస రావు, మాసాయి పేట్ మండల విద్యాధికారి లీలావతి, ప్రధానోపాధ్యాయులు గంగాబాయి, శ్రీ కిషన్, లతాంబర్ రావు, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు గజగట్ల నాగరాజు,వెంకట్రామ్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వరాల నర్సింలు, తిరుపతి రెడ్డి, వెంకటేష్,నగేష్,నరసింహారావు, బాల పోచయ్య,మనోహర్, పెంటగౌడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణ చందర్,యాదగిరి, సత్యనారాయణ, సిద్ధిరాములు, సుధాకర్, ఫర్జానా,రాములు, రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు జగన్ లాల్, విజయసేన రెడ్డి, కృష్ణమూర్తి, సంధ్యా రాణి, సునీత, వాణి, తదితరులు పాల్గొన్నారు,